

“పిరికి మాటలు వినకండి, మాట్లాడకండి. అవి మీ జీవిత గమనానికి ఆటంకమవుతాయి”

- సుభాష్ చంద్రబోస్

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

సంపుటి : 01 సంచిక : 07 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 23-08-2020 ) పేజీలు : 6


janaswaramNEWS 9642067900



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.


## కావలి ఎమ్మెల్యేను అరెస్ట్ చేసి సీఎం జగన్ పారదర్శకత నిరూపించుకోవాలి - జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : రాష్ట్రవ్యాప్తంగా ఉండే పేదలకు ఇళ్ళ స్థలం కేటాయించడం తన ఆశయం అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారని, ఆ ఆశయాన్ని జనసేన పార్టీ తరఫున తాము స్వాగతిస్తున్నామన్నారు జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ జనసేన పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ఒక ప్రక్క సీఎం ఆశయం ఒకలా ఉంటే, మరో ప్రక్క ఎమ్మెల్యేల ఆశయాలు వేరేలా ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన హౌస్ ఫర్ ఆల్ అవినీతి కంటే కొన్ని వందల రెట్ల అవినీతికి ఇప్పటి ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకులు పాల్పడుతున్నారని విమర్శించారు. జనసేన పార్టీతో సహా మిగతా ప్రతిపక్ష పార్టీలన్నీ ఈ ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తుంటే ఆధారాలు చూపించండి అంటూ ( వివరాలు 3 లో )

## గ్రామం స్వరాజ్యం హామీ ఎటూ పోయింది సారూ ?

– శాంతి ప్రసాద్ సింగలూరి



న్యూస్ ( జనస్వరం ) : మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా చాలా విలువైన విషయాలు చెప్పటం జరిగింది. నిజంగా మామూలు పరిస్థితిలో అవి చాలా గొప్పగా పరిగణిస్తారు. కానీ నేడు మన రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు నేపధ్యం, ఇప్పుడు వారు మాట్లాడిన మాటలకు ఎక్కడా లంగరు అందటం లేదు. ఇక్కడే బుర్ర గోక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గ్రామ స్వరాజ్యం తన లక్ష్యం అంట? గ్రామ స్వరాజ్యం అంటే, పంచాయితీ, నగర మునిసిపాలిటీలకు రాజ్యాంగం 73, 74 సవరణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంకి చెందిన 29 అధికారాలను బదలాయింపు చేస్తే, ఎక్కడికక్కడ స్థానిక ప్రభుత్వాలు ( వివరాలు 4 లో )

## ఆ ఆడబిడ్డకు న్యాయం జరిగేనా ?

### ఆ తల్లి న్యాయం కోసం ఇంకా పోరాడుతూనే ఉంది...



» మూడు సంవత్సరాల క్రితం కర్నూల్ లో సుగాలీ ప్రీతి అనే అమ్మాయిని మానభంగం చేసి, చంపేసిన వైనం

» కేసుని సీబీఐ కు అప్పగించాలని పట్టుబట్టిన జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్

» కేసును తప్పుదోవ పట్టించేందుకు మహిళా జర్నలిస్టు యత్నం

న్యూస్ ( జనస్వరం ) : కామాంధుల చేతిలో బలయ్యి కానరాని లోకాలకు పయనం అయ్యిన ఆ ఆడబిడ్డకు మూడు సంవత్సరాలు అయినా ఇంకా న్యాయం జరగలేదు. తన తల్లి న్యాయం కోసం ఇంకా పోరాడుతూనే ఉంది. నేరస్తులు డబ్బు ప్రలోభ పెట్టినా కూడా తన తల్లి లొంగక ఇప్పటికీ న్యాయం కోసం పోరాడుతూనే ఉంది. ఆ కేసును నీరు గార్చేందుకు ఒక మహిళా జర్నలిస్టు కూడా తెగ ప్రయత్నం చేస్తోంది. సాటి మహిళకు న్యాయం కోసం పోరాడక, ఆ కేసును నీరు గార్చేందుకు ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. ఆ చనిపోయినా సుగాలీ ప్రీతి తల్లి వికలాంగురాలు అయినప్పటికీ న్యాయం కోసం ఇప్పటికీ పోరాడుతూనే ఉంది. ఒకానొక సందర్భంలో అధికార నాయకులు కోటి రూపాయలు ఇవ్వజూపి, కేసును వెనక్కి తీసుకోమని బెదిరించారు. అయినా కూడా ఆ తల్లి ఆ డబ్బులకు ఆశ పడలేదు. తన కూతురికి న్యాయం కావాలని నిత్యం కోర్టుల చుట్టూ పోరాడుతున్నది. ( వివరాలు 4 లో )

## జలదిగ్బంధంలో ఉన్న మత్స్యకార గ్రామానికి పడవ ( నావ ) అందించిన కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్



కొత్తపేట ( జనస్వరం ) : ప్రజలకు ఆపద కలిగినప్పుడు వారికి సహకారం అందించేందుకు అధికారమే అక్కర్లేదని, సేవ చేసే మంచి మనసు ఉంటే చాలని నిరూపించుకున్న కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ గారు. గత మూడు రోజులుగా జలదిగ్బంధంలో ఉన్న ఆలమూరు మండలం నాలుగు వేల జనాభా గల బడుగువానిలంక గ్రామానికి సర్కారీ వారు కేవలం రెండు నావలు ఏర్పాటు చేసారు అయితే ఆ గ్రామంలోని చిన్న సన్నకారు రైతులతోపాటు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా జీవనం సాగించడంతో వారికి నిత్యావసర వస్తువులు ఏ రోజుకు ఆ రోజే కిలోమీటరున్నర దూరంలో సమీప గ్రామమైన చెముడులంక వెళ్లి సమకూర్చుకుంటారని, నిత్యావసర వస్తువులు తెచ్చుకోవాలంటే కేవలం రెండు నావలపైనే చెముడులంక వెళ్ల వలసి వస్తుందని వారు అన్నారు. ఈ విషయాన్ని కొత్తపేట నియోజకవర్గం ( వివరాలు 4 లో )

## ముంపు గ్రామాల్లో పర్యటించిన జనసేన నాయకులు



ముమ్మిడివరం ( జనస్వరం ) : తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో వరద ముంపు గ్రామాలైన లంకాఫ్ ఠానేలంక, సలాది వారి పాలెం, పుగాకు లంక గ్రామాలను ఈరోజు జనసేన రాష్ట్ర నాయకులు కందుల దుర్గేష్, పంతం నానాజీ, పితాని బాలకృష్ణ, బండారు శ్రీనువాస్ లు పర్యటించి లంక గ్రామాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ రాష్ట్ర పిఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేస్తానన్న రెండు వేల రూపాయలు తక్షణమే చెల్లించాలని లంక ప్రాంత ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు రూ. 2 వేల రూపాయలు ఇస్తే మీరు ప్రతిపక్షంలో ఉండి రూ. 5 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీరా మీరు అధికారంలోకి వచ్చాక 2 వేల రూపాయలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని జనసేన నాయకులు అన్నారు. పశువులకు పశుగ్రాసం అందించాలని ప్రభుత్వ అధికారులనుకోరారు. ప్రభుత్వంమంజూరుచేసిన ఇళ్లస్థలాలు ముఖ్యంగా లంక ( వివరాలు 4 లో)

## అనాథ పిల్లలకు 90 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జనసైనికులు



నల్గొండ ( జనస్వరం ) : తెలంగాణలోని నల్గొండ జిల్లా ముకుందాపురం గ్రామానికి చెందిన మీసాల పరుశురాములు, అనిత దంపతులు అకాల మరణం చెందడంతో వారి కుమార్తెలు నవ్య, దివ్య, సదా లు అనాథలు అయ్యారు. వారికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి 90 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద బిడ్డలు చిన్న వయసులో తల్లితండ్రులను కోల్పోవడం బాధాకరం అని అన్నారు. భవిష్యత్తులో విద్యాపరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. వేల కోట్ల ఆస్తిపరులు, ప్రజా ప్రతినిధులు ఈ అనాథ బిడ్డలకుఆర్థిక సహాయం చేసి, మేమున్నామని భరోసా కల్పించి ఆదుకోవాలని (వివరాలు 3లో )




## సంపాదకీయం

మానవత్వానికి, మృగత్వానికి జరుగుతున్న సంఘర్షణ ఇది. మానవత్వాన్ని గెలిపించాలి. ఈ విషయంలో తల్లిదండ్రులు మగ పిల్లలను పెంచే విధానంలో మార్పు రావాలి. ఆడపిల్లలను తనను తాను రక్షించుకునే విధంగా తయారు చేయాలి.

పరాయి స్త్రీని మాతృమూర్తితో సమానంగా గౌరవించే సంస్కృతికి పెట్టింది పేరైన భరతగడ్డపై నేడు మహిళలకు భద్రత కరువయ్యింది. మహిళలను దైవంగా కొలిచే దేశంలో వారిపై లైంగిక దాడులు, దౌర్జన్యాలు, హింస నిత్యకృత్య మయ్యాయి. పోలీసులున్నారు. చట్టాలున్నాయి. కానీ నేరాలు జరుగుతూనే ఉన్నాయి. అర్ధరాత్రి స్త్రీలు స్వేచ్ఛగా సంచరించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని మహాత్మాగాంధీ ఉద్ఘాటించారు. మహాత్ముడు అర్ధరాత్రి అన్నాడు. కానీ పట్టపగలే తిరగలేని పరిస్థితి దాపురించింది. ఇంటి నుంచి వెళ్ళిన అమ్మాయి / మహిళ క్షేమంగా తిరిగొస్తుందన్న నమ్మకం లేదు. దారిలో ఎక్కడ ఏ అపాయం పొంచి ఉందో ఊహించలేని పరిస్థితి. నిర్భయ చట్టం వచ్చిన తర్వాత సైతం అత్యాచార ఘటనలు లేకుండా ఒక్క రోజైనా గడవటం లేదు. గృహ హింస చట్టం (Domestic Violence Act), వరకట్న నిషేధ చట్టం, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నిషేధ చట్టం.. ఇలా మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు వచ్చాయి. కానీ మహిళల భద్రతకు మాత్రం హామీ లభించట్లేదు. దేశంలో రోజు రోజుకూ మహిళలపై పెరిగిపోతున్న అకృత్యాలు, అత్యాచారాలు, నిర్భయ లాంటి ఘటనలు, కొత్త చట్టాల నేపథ్యంలో భారత దేశంలో మహిళల భద్రతపై ఈవ్యాసం మీకోసం..

### భారతదేశంలో మహిళలపై నేరాలు - స్థితిగతులు:

భారతదేశంలో ప్రతీ గంటకు ఇద్దరు మహిళలు అత్యాచారానికి గురికావడం దేశంలో నెలకొన్న పరిస్థితి ఎంత విషమంగా ఉందో చెబుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం ప్రతి 26 నిమిషాలకు ఒక మహిళ వేధింపులకు గురౌతోంది. ప్రతి 34 నిమిషాలకు ఒక మహిళపై అత్యాచారం జరుగుతోంది. ప్రతి 42 నిమిషాలకు ఒక మహిళపై లైంగిక వేధింపులు, వరకట్నం కోసం ప్రతి 99 నిమిషాలకు ఒక వధువు బలి అవుతోంది. అవుతూనే ఉంటుంది. ఏటా మహిళలపై నేరాల సంఖ్య పెరుగుతూనే ఉంది. అత్యాచారాలు, అపరహరణలు, వరకట్న వేధింపులు, అమ్మాయిల అక్రమ రవాణా ఇలా అనేక విధాలుగా మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఈ నేరాలు మహిళాభివృద్ధికి శాపంగా మారాయి. చిన్నారులు, యువతులు, మహిళలపై నగరాలు, పట్టణాలు సహా చివరికి గ్రామాల్లో సైతం విచక్షణరహితంగా దాడులు జరుగుతున్నాయి. దేశంలో మహిళల్లో 70 శాతం మంది ఏదో ఒక రూపంలో గృహ హింసను ఎదుర్కొంటున్నారు. NCRB ప్రకారం ప్రతి మూడు నిమిషాలకు ఒకసారి మహిళలపై ఏదో ఒక అఘాయిత్యం జరుగుతూనే ఉంది. ప్రతి తొమ్మిది నిమిషాలకు ఒకసారి భర్త అత్తమామల రూపంలో వివాహితలు వేధింపులు, హింస బారిన పడుతున్నారు. పనిచేసే మహిళల్లో (Working women) ఎక్కువ శాతం విధులకు వెళ్లి వచ్చేటప్పుడు తమకు రక్షణ లేదని వెల్లడించారని అసోచామ్‌సర్వే తేల్చింది. ఢిల్లీ దాని పరిసర ప్రాంతాలతో పాటు ముంబై, పూణె, కోల్‌కతా, హైదరాబాద్‌లోని పెద్ద సంస్థలతో పాటు, మధ్యస్థ చిన్నతరహా కంపెనీల్లో పనిచేస్తున్న 5 వేల మందిని ఈ సంస్థ సర్వే చేయగా, ఏకంగా 92 శాతం మహిళలు ఇదే

# మానభంగాల మహాభారతం



అభిప్రాయాన్ని వ్యక్తం చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా బీపీఓ, ఐటి అనుబంధ రంగాలు, హాస్పిటాలిటీ, పౌర విమానయానం, నర్సింగ్‌హోమ్స్ లో పనిచేస్తున్న మహిళలు తమకు తగిన రక్షణ లేదని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు అందుబాటులో లేకపోవడం, సమాచార లోపాల కారణంగా నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. పట్టణాల్లో పోలీసు భద్రత, నిరంతర గస్తీ ఉన్నప్పటికీ నేరాలు విచ్చల విడిగా జరుగుతున్నాయి. అభం శుభం తెలియని పసిమొగ్గలతో పాటు బాలికలు, మహిళలపై జరిగే దాడులు దేశానికి మచ్చతెస్తున్నాయి. విదేశీ మహిళా పర్యాటకులపై చోటుచేసుకుంటున్న వేధింపుల సంఘటనలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని సాక్షాత్తూ పర్యాటక శాఖే నిగ్గుతేల్చింది.

రాజ్యాల కోసం యుద్ధాలు జరిగినా, దేశ విభజనలు జరిగినా, సామాజిక సమస్యలపై పోరాటాలు జరిగినా, కులమతాల కుమ్ములాటలు జరిగినా మొదటి బాధితులు మహిళలే అవుతున్నారు. చివరికి వినిమయ సంస్కృతిలో ఒక మారకపు వస్తువుగా మార్చేస్తున్నారు. ఫలితంగా అమ్మ కడుపులోనే అంతం చేసేందుకు కూడా సాహసిస్తున్నారు. ఇలా పుట్టుక నుంచి చావుదాకా అడుగడుగునా ఆంక్షలతో, అభద్రతతో జీవించాల్సిన స్థితికి నెట్టబడుతున్నారు.

### పితృస్వామిక భావజాలం :

అనాదిగా కొనసాగుతున్న పితృసామ్య వ్యవస్థ మహిళలను శారీరకంగా, మానసికంగా బలహీనులుగా మార్చి లింగపరమైన అసమానతల సమాజంగా మార్చడం వల్లనే మహిళలపై వివిధ రకాల దాడులు జరుగుతున్నాయని సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. మహిళలను సంభోగ వస్తువుగా, పిల్లల్ని కనే యంత్రంగా, వంటింటి కుందేలుగా, వరకట్నం తీసుకువచ్చేవారిగా మాత్రమే చూస్తూ వారిపై అజమాయిషీ చలాయించే పితృస్వామిక భావజాలం సమాజంలో బాగా పాతుకుపోయి ఉంది. భారతీయ సమాజంలో ఆడది అంటే చులకన భావం వ్యాపించి ఉంది. పురుషాధిక్య సమాజం మహిళను ఏమీ చేయలేని బలహీనురాలు, నిస్సహాయురాలిగా చిన్నచూపు చూస్తోంది. దీనిని ఉగ్గుపాలతో కలిపి తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచుతున్నారు. భార్య, తల్లి, పక్కింటమ్మాయి అందరూ ఆడవాళ్ళే. వారిపై నేనేం చేసిన చెల్లుబాటు అవుతుందనే ధోరణి. వారిని దాడులకు పురిగొల్పుతోంది. స్త్రీ అస్తిత్వాన్ని గుర్తించని పితృస్వామిక ఆధిపత్య ధోరణి మహిళలపై లైంగిక, భౌతిక దాడులకు కారణమవుతోంది

### వరకట్న దాహం:

మహిళలపై హత్యాయత్నాలు, భౌతిక దాడులకు ప్రధాన కారణం వరకట్నం. నిరక్షరాస్యుల నుంచి ఉన్నత విద్యావంతుల వరకు, పేదల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ వరకట్నం కోసం, అదనపు కట్నం కోసం మహిళలను చిత్రవధ చేస్తున్నారు.

### చలన చిత్ర,, శ్రవణ మాధ్యమాల ప్రభావం:

మహిళలను అన్ని రకాల వ్యవస్థలలోనూ ఆట వస్తువుగానే చూస్తున్నారు. మహిళపై లైంగిక దాడులకు మరో ప్రధాన కారణం చలనచిత్ర, శ్రవణ మాధ్యమాలు. స్త్రీ అంగాంగ ప్రదర్శన, వర్ణనలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి చలనచిత్ర, దృశ్య మాధ్యమాలు. స్త్రీని వ్యక్తిత్వం ఉన్న మనిషిగా కాకుండా శృంగార వస్తువుగా చిత్రీకరిస్తున్నారు. ఫిలిం సెన్సార్ బోర్డు ఉన్నా ఐటం సాంగ్ లేని సినిమాలు రాకపోవడం దురదృష్టకరం. హీరోయిజం.. సినిమాలు, హీరోల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. హీరోయిన్ ప్రేమిస్తున్నట్లు.. దానికి ఎంతకైనా తెగించి గొప్ప ప్రేమగా నిరూపించుకున్నట్లు.. సినిమాల్లో చూపిస్తారు. దీన్నే నిజజీవితంలో నేటి యువత పాటిస్తుంటారు. రాక్షస ప్రేమతో అమ్మాయిల మనసులు గాయపరుస్తుంటారు. ఇది చాలా అనర్ధదాయకం. సినిమాల్లో ప్రేమ పేరుతో మహిళలపై జరిగే దాడిని చూపించే దృశ్యాలను కట్టడి చేయకపోవడం వల్లే ఈ విపరిణామాలు సంభవిస్తున్నాయంటున్నాయి మహిళాసంఘాలు. అటు సీరియళ్లలోనూ మహిళలపై దౌర్జన్యాలను చూపిస్తున్నారు. దీనివల్ల యువత పెడదోవ పడుతోంది.

### పోర్నోగ్రఫీ (అశ్లీల సాహిత్యం, దృశ్యాలు):

సాంకేతిక పరిజ్ఞానం రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. సాంకేతికరంగ అభివృద్ధి సమాజానికి ఎంత మేలు చేస్తుందో అంతే విచ్ఛిన్నం కలిగిస్తోంది. టెక్నాలజీని దుర్వినియోగం చేయడం వల్ల జరిగే దుష్పరిణామాల్లో మహిళలపై లైంగిక దాడులు కూడా ఒకటి. నియంత్రణ లేని అశ్లీల సాహిత్యం, అసభ్యకర దృశ్యాలు నేడు మొబైల్స్, ల్యాప్ టాప్, కంప్యూటర్ లలో దర్శనమిస్తున్నాయి. ఇవన్ని ఇవన్ని చాలా సులభంగా లభిస్తుండటం వల్ల యువత మనసులను కలుషితం చేయడమే కాదు స్త్రీలపై లైంగిక దాడులకు, అత్యాచారాలకు పాల్పడేలా పురికొల్పుతున్నట్లు అనేక కేసుల్లో వెల్లడైంది.

### పాశ్చాత్యీకరణ:

సమాజంపై పాశ్చాత్యీకరణ ప్రభావం విపరీతంగా పెరిగిపోయింది. పాశ్చాత్య దేశాల్లో విచ్చలవిడి శృంగారం లాంటి పెడ ధోరణుల ప్రభావంతో యువత మహిళలపై లైంగిక దాడులకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. విదేశీ సంస్కృతి ప్రభావంతో యువత ఆడవారిపై లైంగిక దాడులకు పాల్పడుతున్న ఉదంతాలు లెక్కలేనన్ని వెలుగులోకి వస్తున్నాయి.

### నైతిక విలువల పతనం:

సమాజంలో అన్ని వ్యవస్థల్లోనూ నైతిక విలువలు పతనమవుతుండటం కూడా మహిళలపై అత్యాచారాలు, హత్యలు, లైంగిక దాడులు పెరగడానికి ఒక కారణమే. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పతనమవడంతో పిల్లల్లో తగిన పరిపక్వత, సంపూర్ణ వ్యక్తిత్వం పెంపొందటం లేదు. వ్యక్తిగత క్రమశిక్షణ, స్వీయ నియంత్రణపై యువతకు తగిన మార్గనిర్దేశం చేసేవారే కరువయ్యారు. ఇంటా బయటా వారికి తగిన క్రమశిక్షణ, జవాబుదారీతనం లోపించడం కూడా నేర తీవ్రతకు దారితీస్తుంది.

### పైశాచిక ప్రేమ:

అమ్మాయిలు ప్రేమ అంగీకరించని కారణంగా అబ్బాయిలు యాసిడ్ దాడులు, గొంతుకోయడం లాంటి దారుణాలకు ఒడిగడుతున్నారు. అమ్మాయి తనకు దక్కలేదని కసి, పగ, ద్వేషాలు పెంచుకొని దాడులు చేస్తున్నారు. తనకు దక్కనిది మరెవరికీ దక్కకూడదని బాహ్య సౌందర్యాన్ని పాడుచేయాలని యాసిడ్ దాడులు చేస్తున్నారు. నేరప్రవృత్తి ఉన్నవారే ఎక్కువగా ఈ నేరాలకు పాల్పడుతున్నారు.

### విష సంస్కృతి:

అభివృద్ధి పరిణామాల కారణంగా జీవనశైలిలో మార్పులు వస్తున్నాయి. ప్రమాణాలు మారుతున్నాయి. ఇదే తరహాలో నేరాలూ పెచ్చరిల్లుతుండటం ఆందోళనకర పరిణామం. సామూహిక అత్యాచారాల వంటి క్రూర ఘటనలు నానాటికీ పెరిగిపోతుండటం సభ్యసమాజాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అత్యాచారం కేవలం మహిళల సమస్యకాదు. సమాజంలోని మానసిక రుగ్మతకు చిహ్నం. అడుగంటుతున్న మానవీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం. అనేక ఘటనల్లో అత్యాచారానికి పాల్పడిన నిందితులు, బాధితులకు తెలిసినవారై ఉంటున్నారు. విద్యావంతులైనవారు సైతం వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. మహిళలపై ఇంటా బయటా ఆకృత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సామాజికంగా జరుగుతున్న ప్రయత్నాలు నామమాత్రం. అందుకే ఎలాంటి జంకు లేకుండా నేరగాళ్లు రెచ్చిపోతున్నారు.

( వచ్చే భాగం తరువాయి సంచికలో )

by
చంద్రశేఖర్
ట్విట్టర్ ఐడి : @chandrasekarJSP

## కావలి ఎమ్మెల్యేను అరెస్ట్ చేసి సీఎం జగన్ పారదర్శకత నిరూపించుకోవాలి

( మొదటి పేజీ తరువాయి )

రంకెలేసే అధికార పార్టీ నాయకులకు కావలి భూదందాలో జరిగిన అవినీతి ఆధారాలతో సహా అన్ని పత్రికలు, మీడియా ఛానెళ్ళు ఫోకస్ చేసినా కూడా కనిపించట్లేదా, గుడ్డి వారైపోయారా అంటూ ఆయన ప్రశ్నించారు. కావలి ప్రాంతంలో గత ప్రభుత్వంలో టిడ్కో ద్వారా సేకరించిన 97 ఎకరాలకు తోడు బుడమకుంట ఇందిరమ్మ కాలనీ వద్ద 35 ఎకరాలు కలిపి ప్రభుత్వానికి నష్టం లేకుండా 132 ఎకరాలను పేదలకు పంచేందుకు సబ్ కలెక్టర్ శ్రీధర్ సిద్ధం చేస్తుంటే ఆయన్ను ఆకస్మిక బదిలీ చేయించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇదే అంశంలో ఆర్డీవో సుధాకర్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి 3 రోజులకే సెలవు పై వెళ్లిపోయిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

రెండవ ప్రతిపాదన క్రింద బుడమగుంట ఇందిరమ్మ కాలనీకి అతి సమీపంలో రైతులు ప్రభుత్వానికి భూములు ఇవ్వడానికి సిద్ధపడితే కమీషన్ సెట్ కాలేదని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, అతని అనుచరులు అడ్డుపడింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇక మూడవ ప్రతిపాదన క్రింద ముసునూరు ప్రాంతం వద్ద ఎమ్మెల్యే తన బినామీలతో జూలై లో రిజిస్టర్ చేయించిన ఎకరా 10 నుండి 12 లక్షల రూపాయలు విలువ చేసే భూములను 59 లక్షలకు ఫైనల్ చేయాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చిన విషయం అందరికీ తెలిసిందే కదా అని అన్నారు. ఈ అవినీతిని అడ్డుకునే ప్రయత్నం చేసిన అప్పటి కలెక్టర్ మిరియాల వెంకట శేషగిరిబాబు ని ఘోరంగా అవమానించి సెలవు పై వెళ్లేలా చేసి అక్రమ బదిలీ చేయించిన విషయం జిల్లా ప్రజలందరికీ తెలిసిన విషయమే కదా అని ఆయన అన్నారు. అటు తర్వాత జాయింట్ కలెక్టర్ వినోద్ కుమార్ బదిలీ కావడం, సుడా వైస్-ఛైర్మన్ డాక్టర్ నవ్య సెలవుకి దరఖాస్తు చేసుకోవడం చూస్తుంటే ప్రశాంతంగా ఉండే నెల్లూరు జిల్లాలో ఈ వైసీపీ వారు ఎలాంటి విపత్కర పోకడలకు శ్రీకారం చుట్టారో తెలుస్తోందని విమర్శించారు. 11 కోట్ల రూపాయలు విలువ చేయని భూములకు 66 కోట్ల రూపాయలుగా చూపించి 55 కోట్ల రూపాయలను కొల్లగొట్టే అవినీతి వ్యూహం రచించిన కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పై ముఖ్యమంత్రి చర్యలు తీసుకుని తన పారదర్శకత నిరూపించుకోవాలని కోరారు.

వ్యక్తిగత భద్రతకు భంగం కలిగించేలా తన ఫోన్ కాల్ డేటాను, తమ అనుచరుల కాల్ డేటాను సైతం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనధికారికంగా సేకరించిన సమాచారం తన వద్ద ఉందని, ఈ అనైతిక వ్యవహారానికి పాల్పడిన అధికారులు కూడా ఎవరో తనకు తెలుసని, త్వరలోనే ఈ అంశంపై జిల్లా ఎస్పీని కలవనున్నట్లు తెలిపారు. ఫోన్ కాల్స్ డేటాను సేకరిస్తే భయపడే దానికి తామేమి అవినీతి కార్యక్రమాలు చేయట్లేదని, ముఖ్యమంత్రి తమ ఎమ్మెల్యేలు, అనుచరుల కాల్ డేటాను తెప్పించుకుని పరిశీలిస్తే అనేక అవినీతి కుంభకోణాలు బయటపడతాయని తెలిపారు.

## వల్లిసీయా జనసైనికుల సహకారంతో 4 లక్షల రూపాయల విలువ గల మాస్కులను 8 గ్రామాలకు పంచిన జనసైనికులు




గుంటూరు ( జనస్వరం ) : గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండల పరిధిలో జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జనసేవా కార్యక్రమాలు చేపట్టింది. ఎన్.ఆర్.ఐ. జనసేన విభాగం స్థానిక జనసేన నాయకుల భాగస్వామ్యంలో 8 గ్రామాల్లో ఇంటింటికీ మాస్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మొదట 5 గ్రామాల పరిధిలో 15 వేల మందికి రెండు లేయర్ల మాస్కులు పంపిణీ చేయాలని నిర్ణయించారు. అయితే ఆ కార్యక్రమాన్ని 8 గ్రామాలకు విస్తరించారు. మొత్తం రూ. 4 లక్షల వరకు ఖర్చు చేసి ప్రత్యేకంగా ఈ మాస్కులు తయారు చేయించారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో కరోనా వ్యాప్తి ఉధృతంగా ఉండడం, అదే సమయంలో ఇంటింటికీ మాస్కులు పంపిణీ చేస్తామన్న ప్రభుత్వ హామీ కేవలం హామీగా మిగిలిపోవడంతో, మండల పరిధిలోని 8 గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ మాస్కులు పంపిణీ చేశారు. ఫిరంగిపురం, ఎర్రగుంట్లపాడు, కండ్రిక, 113 తాళ్లూరు, తక్కెళ్లపాడు, సుదురుపాడు, బేతపూడి, గరుడాచలపాలెం తదితర గ్రామాల్లో ఇంటింటికీ, ప్రతి ఒక్కరికీ మాస్కులు అందచేశారు.

## ప్రభుత్వ అలసత్వానికి నిరసనగా రోడ్డుపై వరి నాట్లు నాటిన జగ్గయ్యపేట జనసేన నాయకులు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్ పేట గ్రామం నుంచి గండ్రాయి వెళ్లే రహదారి మార్గాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు బాడిశ మురళీకృష్ణ బృందం రహదారిని సందర్శించారు. వాగులను తలపిస్తున్న రహదారి గుంతలతో కూరుకుపోయి ఉండటంతో జనసేన నాయకులు వినూత్నం గా రహదారి మీద నీటితో నిండి ఉన్న గుంతల లో వరి నాట్లు వేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో బాడిశ మురళీకృష్ణ మాట్లాడుతూ షేర్ మహ్మద్ పేట గ్రామం నుంచి గండ్రాయి వెళ్లే రహదారిలో గుంతలు పడి రహదారి వాగులను తలపిస్తున్నాయని వచ్చే పోయే వాహన దారులకు చాలా ఇబ్బందికరంగా మారాయని రాత్రి సమయం లో ప్రయాణిస్తున్న వాహనదారులు వాహనాలు గుంతలో పడి, క్రిందపడి గాయాల పాలయ్యారని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రమాదాలు జరిగిన తరువాత అనుకున్న ప్రయోజనం ఉండదని అన్నారు స్థానిక ప్రజలు. ఈ విషయంపై ముందుగానే ప్రభుత్వం దృష్టి పెట్టి ఈ రహదారిని మరమ్మత్తులు చేయాలని మురళీకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కొర్రపాటి గోపీచంద్, రామారావు, చారి, లింగరాజు, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్ల 50 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



కడప ( జనస్వరం ) : కడప నగరంలో జనసేన పార్టీ నగర కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలలో భాగంగా, కడప నియోజకవర్గ ఇంచార్జి మరియు శ్రీ సుంకర శ్రీనివాస్ గారు, జనసేన NRI సేవా సమితి కువైట్ వారి శ్రీ తిమ్మి శెట్టి శివశంకర్ గారు మరియు జనసేన పార్టీ కడప నగర కమిటీ వారి ఆర్థిక సహాయంతో కరోనా కష్టకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి నిరుపేదలైన ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్ల 50 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసైనికులు , తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు నియోజకవర్గంలో మెగా యువత, జనసైనికుల ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం



తిరువూరు ( జనస్వరం ) : తిరువూరు నియోజకవర్గం, చీమలపాడు మండలం చిరంజీవి యువత, జనసైనికుల ఆధ్వర్యంలో చిరంజీవి గారి 65వ సంవత్సరం పుట్టిన రోజు సందర్భంగా చిరంజీవి యువత ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు మరియు సహాయక కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా ఈ రోజు గారి జన్మదిన వజ్రోత్సవాలలో గవర్నమెంట్ కరోనా ఆసుపత్రిలో విస్తృతంగా సేవ చేస్తున్నటువంటి అంగన్వాడీ ఆయా గారికి, ఏ యన్ యమ్ గారికి, ఆశ వర్కర్స్ కు పండ్లు మరియు కూరగాయలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, జనసైనికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల్లో పర్యటించిన జనసేన నాయకులు

( మొదటి పేజీ తరువాయి )

స్థలాలు చెరువును తలపించే విధంగా ఉన్నాయని వాటిని మార్చి మరొక ప్రదేశంలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుర్ధటి జమ్మి, గోదాశి పుండరీష్, దూడల స్వామి దామిశెట్టి రాజా జక్కంశెట్టి పండు, బందారు వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.


## అనాథ పిల్లలకు 90 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జనసైనికులు

( మొదటి పేజీ తరువాయి )

అన్నారు. ముగ్గురు ఆడబిడ్డలు అనాథలు కావడం నా మనస్సు చలించింది అన్నారు. వీరి దాన హృదయానికి గ్రామస్తులు పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఆలువాల పవన్, మీసాల మహేశ్, అంది శ్రీను, పూర్ణ నాగార్జున్, చంద్ర కాంత్, వరుణ్, జితేందర్ గోపీనాధ్, శ్రీకాంత్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో వారం రోజులపాటు పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా జనసేవ కార్యక్రమాలు

జగ్గయ్యపేట ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు 2020కి సంబంధించిన పోస్టర్ ని జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి పట్టణ జనసేన కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ జనసైనికులతో కలిసి ఆయన విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా అధ్యక్షుల వారి జన్మదిన వేడుకల్ని నిర్వహిస్తున్నామని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో ఆయన సేవాస్ఫూర్తితో మేము సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వార్షికోత్సవాల్లో భాగంగా ఎనిమిది రోజుల పాటు ఈ సేవ కార్యక్రమంలు నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. మొదటి రోజు స్థానిక ఆర్ సి యమ్ స్కూల్ లో గల అనాథ పిల్లలకి పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు పంపిణీ, సర్వ మత ప్రార్థనలో భాగంగా బిలాల్ మసీదు, బేతేస్థ చర్చ్, వినాయక స్వామి ఆలయల్లో అధ్యక్షుల వారి పేరు మీద ప్రత్యేక ప్రార్థనలు, అనాథాలకి, వృద్ధులకు, యాచకులకి అన్నదాన కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం, "రక్తదాన" శిబిరం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ మహోత్తర కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ, పాషా, హేమంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## పవన్ కళ్యాణ్ గారి జన్మదినానికి ప్రత్యేక గీతాన్ని రూపొందిస్తూ పోస్టర్ విడుదల




జగ్గయ్యపేట ( జనస్వరం) : జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నందిగామ నియోజకవర్గ జనసేన నాయకులు తోట సాయి గారు పవన్ కళ్యాణ్ గారిపై ఒక ప్రత్యేక గీతాన్ని రూపొందించడం జరుగుతుంది. దానికి సంబంధించిన మొదటి అప్డేట్ పోస్టర్ ని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ గారు నేడు వారి కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతిన మహేష్ గారు మాట్లాడుతూ అధ్యక్షులు వారు పవన్ కళ్యాణ్ గారి మీద ప్రత్యేక గీతాన్ని రూపొందిస్తున్న వేళ ఈ కార్యక్రమంలో నేను కూడా భాగస్వామ్యం అవటం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా తోట సాయి గారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారిపై ఒక ప్రత్యేక గీతాన్ని ఆయనకి, అభిమానులకి, జనసైనికులకి అందివటం అనేది నా చిరకాల కోరిక అని, అందులో భాగంగానే ఈ గీయాన్ని రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ గేయం యొక్క ముఖ్య ఉదేశం పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, ఆయన నాయకత్వం, ప్రజల పట్ల ఆయనకి ఉన్న అభిమానం అన్ని కలవరించుకుని ఉంటాయని ఆయన తెలిపారు. ఈ పాటకి ప్రముఖ సినీ గాయకుడు శ్రీ రఘు కుంచె గారు స్వరాన్ని అందిస్తున్నారని ఆయన తెలిపారు. సేనాని మీడియా వర్క్స్ తరుపున లేబాక శ్యాం గారి పర్యవేక్షణలో, కుమ్మరి రాజేష్, ఈమని కిషోర్ కుమార్ పి ఆర్ ఓ లుగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట ఓంకార్, తోట వేణు తదితరులు పాల్గొన్నారు.

## నగిరి నియోజకవర్గం నందు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న జనసేన మరియు బీజేపీ పార్టీ నాయకులు



నగరి ( జనస్వరం ) : నగరి జనసేన నాయకులు దేవ మాట్లాడుతూ భారత దేశంలో ఆంధ్రరాష్ట్రంలో చేనేత పవర్ లూమ్స్ మీద ఆధారపడిన నియోజకవర్గం మన నగరి పట్టణం అని అన్నారు. సుమారు 10 వేల కుటుంబాలు, 45 వేల మంది ఈ చేనేత ఆధారిత మీద ఆధారపడి బతుకుతున్నారు. చేనేత వాళ్ళకి ఇచ్చినట్టు వీళ్ళకి కూడా 24వేలు సహాయం చేయాలి. చేనేత వాళ్లకి కూడా అందరికి అందలేదు కేవలం 40 శాతం మాత్రమే ఇచ్చారు అని ఆయన ధ్వజమెత్తారు. 70 కోట్లు టర్నోవర్ ఉన్న మన నగరిని చేనేత పట్టణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మన నగరికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అలాంటి మన నగరాన్ని వైసీపీ ఎమ్మెల్యే రోజా గారు గాలికొదిలేశారని అన్నారు. జనసేన మరియు బీజేపీ నాయకులు కలసి చేనేత ఆధారిత వ్యక్తులను కలసి వారి సమస్యలను వినడం జరిగింది. అలాగే వారి సమస్యలను పార్టీ అధిష్టానానికి తెలియజేస్తామని అన్నారు. అలాగే చేనేత వారికి ఇచ్చినట్టుగా ఈ పవర్ హ్యాండ్ లూమ్స్ ఆధారంగా పని చేసేవారికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న చేతన్న హస్తం అందించాలని సంబంధిత MRO గారికి వినతి పత్రం అందచేయడం జరిగింది. దీనికి గాను ఎమ్మార్వో గారు స్పందిస్తూ ప్రభుత్వ వర్గాలతో చర్చించి తగు పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేవ, ఉపేంద్ర, మోహన్, భాస్కర్, మని, చందు, బిజెపి నాయకులు రాజశేఖర్ రాజు, పొన్నప్పన్, తదితర సీనియర్ బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం హామీ ఎటు పోయింది సారూ?

( మొదటి పేజీ తరువాయి )

స్థానిక ప్రభుత్వాలు ఆర్థికంగా బలపడి, మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వస్తుంది అని ఏమాత్రం కనీస జ్ఞానం, అవగాహన ఉన్నవారైనా చెబుతారు. పైగా పంచాయితీ ప్రెసిడెంట్లు, మునిసిపాలిటీ ఛైర్మన్లు ఎమ్మెల్యేలు, ఎంపీలు కన్నా గొప్ప పేరుతో, వారిని దాటిన కీర్తిప్రతిష్టలు అర్జిస్తారు. అనగా రాజకీయంగా విపరీతమైన బలవంతులుగా తయారవుతారు. ఎమ్మెల్యేలు నామ మాత్రం అవుతారు. పైగా నిధులు అంతర్గతంగా, కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తాయి కాబట్టి, ముఖ్యమంత్రి అనేవాడిని కూడా లెక్క చేయకుండా ఉండే పరిస్థితి వస్తుంది. అందుకే ఏ రాజకీయ పార్టీ కూడా దీనిని సమ్మతించదు. కానీ జనసేన పార్టీ మాత్రమే ఇటువంటి గ్రామ స్వరాజ్యం ఇస్తామని హామీ ఇస్తుంది.

ఇకపోతే గ్రామ స్వరాజ్యం పేరుతో, గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీ లలో ఉన్న ప్రభుత్వ యంత్రాగానికి సమాంతరంగా మరోక రాజ్యాంగేతర వ్యవస్థ అయిన గ్రామ/వార్డు వాలంటీర్ల వ్యవస్థ తేవటం జరిగింది. దీని ద్వారా రాష్ట్రంలో చీమ చిటుక్కు మన్నా ప్రభుత్వంలో ఉన్న వారికి తెలియాలి అనేది బహిర్గత ప్రవచనం. కానీ అంతర్గతంగా అదేశం ఏమిటంటే మనవారెవరు, పరాయి పార్టీ వారేవరో గుర్తించి, రాబోయే ఎన్నికల లోపు పరాయి వారందరినీ తమ వైపు తిప్పుకోవటం అనేది. కాని వారిని, కలసి రాని వారిని వేధించటం అనేది ఒక దీర్ఘకాల ప్రణాళిక.

నాడు ఇదే భ్రమలో చంద్రబాబు ఉండి, జన్మభూమి కమిటీలు పెట్టి, ఇప్పుడు సోయలో లేకుండా పోయాడు. రేపు జగన్ రెడ్డి పరిస్థితి కూడా ఈ గ్రామ/వార్డు వాలంటీర్ల వ్యవస్థతో అదే. ఇప్పటికే సదరు వ్యవస్థలో ఉన్న 95% మంది యుశ్రారైకాపా కార్యకర్తలే అని చెప్పటం, ప్రతీ వారంలో రెండు, మూడు సార్లు వీరు రాష్ట్రంలో చేస్తూన్న అకృత్యాలు, దౌర్జన్యాలు, నేరాలు పత్రికలలో రావటం చూస్తూన్నాము. బయటకి వచ్చేవి మాత్రమే ఇంత భయానకంగా ఉంటే, ఇక ప్రజలకు తెలియకుండా ఏన్ని జరుగుతున్నాయో బహిర్గతం కావటం లేదు. ఏమైనా ఏవరు తీసుకున్న గోతిలో వారే పడతారు. కాకపోతే ఈలోపు 7,250 కోట్లు రూపాయలు ప్రజాధనం వీరికి జీతాల రూపంలో సమర్పయామి అయ్యే పరిస్థితి కనిపిస్తోందని జనసేన పార్టీ శాంతి ప్రసాద్ సింగలూరి గారు తన భావాల్ని వ్యక్తం చేశారు.

## మత్స్యకార ప్రజలకు అండగా పోరాడుతున్న టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్

టెక్కలి ( జనస్వరం ) : భావనపాడుపోర్టు భూముల సేకరణ నుండి సెలగపేట చెరువుల (మర్రిపాడు పంచాయతీ, సంతబొమ్మలి మండలం) మినహాయింపును ఇవ్వాలని ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించుకొన్నా ఫలితం లేదు. స్థానిక జనసేన కార్యకర్తలు టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కణితి కిరణ్ కుమార్ గారు ఆ గ్రామ ప్రజలను కలసి ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. మర్రిపాడు పంచాయతీ, సంతబొమ్మలి మండలం గ్రామంలో నివసిస్తున్న గ్రామ ప్రజలు వృత్తి పరంగా చేపల వేట, ఉప్పు దాని అనుబంధ పరిశ్రమలలో కూలీలగాను, వ్యవసాయ కూలీలగాను, జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం భావనపాడు పోర్టు నిర్మాణంలో భాగంగా చేపడుతున్న సర్వేలో సెలగపేట గ్రామానికి చెందిన మూడు చెరువులు, చెరువు వెనుక భాగంలో ఉన్న కొంత వ్యవసాయ భూములను సుమారుగా 80 ఎకరాలను సర్వే జరిపించినారు ప్రభుత్వ అధికారులు. సెలగపేట గ్రామస్థులు పైన తెలిపిన 3 చెరువుల (ధర్మ కోనేరు, కొత్తమ్మ చెరువు, కోమటి చెరువు) నీటిని ఇంటి దైనందిక అవసరాలకు, పశువుల వాడకం కొరకు ఉపయోగిస్తున్నారు. కావున సెలగపేట గ్రామానికి ఆనుకొని ఉన్న సర్వే భూములను, 3 చెరువులను పోర్టు భూముల సేకరణ నుండి మినహాయించవలసినదిగా కోరుచున్నమని కణితి కిరణ్ గారు కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఈ సమస్య పై స్పందించి సెలగపేట గ్రామంలో గల 3 చెరువులను, 80 ఎకరాల వ్యవసాయ భూములను పోర్టుభూముల సేకరణ నుండి మినహాయింపు ఇచ్చి న్యాయం చేయవలసిందిగా టెక్కలి జెనసేన పార్టీ నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆ బిడ్డకు న్యాయం జరిగేనా ?

( మొదటి పేజీ తరువాయి )

2007 వ సంవత్సరంలో సుగాలీ ప్రీతి 10 వ తరగతి కర్నూల్ లోని కట్టమంచి రామలింగా రెడ్డి రెసిడెన్సీయల్ స్కూల్ లో చదివేది. ఒకరోజు తాను తన రూములో శవమై కనిపించింది. పోలీసులు ఆత్మహత్య అని రిపోర్టు ఇచ్చారు. కానీ, పోస్టుమార్టంలో మాత్రం తనను అత్యాచారం చేసి చంపి ఉండవచ్చు అని రిపోర్టు ఇచ్చింది. ప్రీతి తల్లితండ్రులు అది ఆత్మహత్య కాదు, మానభంగం చేసి హత్య చేశారని ఆరోపిస్తున్నారు. తమ గొంతుకు విద్యార్థి సంఘాలు తోడు అవ్వడంతో ఆ సమస్యను మరింత బలమైంది. ప్రభుత్వాలు మాత్రం నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని భావించి, ఆ తల్లి జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని విన్న తర్వాత తాను చలించిపోయి ఆ అమ్మాయి న్యాయం కోసం లక్షలాది మంది జనసైనికులతో కర్నూలులో ర్యాలీ చేయడం, ఆ తర్వాత కేసును సీబీఐ కు అప్పగించడం జరిగింది.

## ఆచంట నియోజకవర్గంలో 100 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన జనసేనపార్టీ నాయకులు



ఆచంట ( జనస్వరం ) : ఆచంట నియెజికవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో జనసేనపార్టీ పర్యటించి, అక్కడ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, మొదట విడతగా భీమలాపురం గ్రామంలో ఏటుగట్టు లోపల నివసిస్తున్న సుమారు 100 కుటుంబాలకు జనసేన నాయకులు మల్లినీడి తిరుమల రావు గారి ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. స్థానిక అడ్డాల దుర్గారావు మాట్లాడుతూ గత వారం రోజులుగా లంకప్రాంత ప్రజలు జలదిగ్బంధం లో ఉన్నారని, వారికి కనీస సౌకర్యాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని, అక్కడ ప్రజలు వారికి కనీస అవసరాలు కూడా ప్రభుత్వం తీర్చలేకపోయిందని, గత వారం రోజులుగా అంధకారంలో ఉన్నామని అన్నారు. రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి, వారికి తగిన న్యాయం చెయ్యాలని, పంట నష్ట పోయిన వారికి ఆర్థిక సాయం చేయాలని, వరద ప్రభావిత ప్రాంత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రెండు వేలరూపాయలు సరిపోదని, ప్రతి కుటుంబానికి కనీసం పదివేలు ఆర్థిక సహాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంగలదాసు దానయ్య, అడ్డాల మధు, మేకా చంద్రకుమారి, సలాది, మారుతి, తోట ఆదినారాయణ, కడిమి ఉమ, లింగోలు రాఘవులు తోట సాయి బాబా, జడ్డు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో ఉన్న మత్స్యకార గ్రామానికి పడవ ( నావ ) అందించిన జనసేన నాయకులు

( మొదటి పేజీ తరువాయి )

బండారు శ్రీను దృష్టికి తీసుకుని వెళ్లడంతో తక్షణం స్పందించిన ఆయన మరో మరబోటు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరాలు తగ్గట్టుగా ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కరోనా కష్ట కాలంలో బండారు శ్రీను చేసిన సేవకు బడుగువానిలంక గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కరోనా కాలంలో చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో జనసైనికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అవసరమైన చర్యలు చేపట్టాలి

గోదావరి నదికి వరద ఉధృతి ప్రమాదకర స్థాయిలో ఉంటుందని కేంద్ర జల సంఘం హెచ్చరికలు చేసిన నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధతతో ఉండాలని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో సూచించారు. ధవళేశ్వరం దగ్గర రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేటప్పటికే గోదావరి జిల్లాల్లోని లంక భూములు, కొన్ని గ్రామాలు నీట మునిగిపోయాయి. ఉభయ గోదావరి జిల్లాల రైతాంగం ఆందోళనలో ఉన్న విషయం నా దృష్టికి చేరింది. మరో వైపు ఎగువన ఉన్న భద్రాచలంలో ఇప్పటికే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తతతో తగిన పునరావాస చర్యలు చేపట్టాలి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి తగిన వైద్య, ఆరోగ్య, వసతులు కల్పించాలి.

ఇప్పుడు వస్తున్న వరదలను ప్రత్యేక దృష్టితో చూసి అత్యంత జాగ్రత్తలు అనుసరించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కరోనా వ్యాప్తి తీవ్రంగా ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు చాలా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ తరుణంలో వరద ప్రభావిత ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలి. భౌతిక దూరానికి ఆస్కారం ఉండేలా లాంచీలు, మర బోట్లను ఎక్కువ సంఖ్యలో సిద్ధపరచుకోవడంపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలి. పునరావాస కేంద్రాల సంఖ్యను పెంచి అక్కడ కూడా కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. కరోనా వైరస్ విస్తృతికి ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అలాగే పంటలు నష్టపోతున్న రైతులకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం ఆ నష్టాన్ని భర్తీ చేస్తామని ప్రకటించాలని జనసేనాని కోరారు.

### ఆత్మ నిర్భర్ భారత్ అంటే మన ఉత్పత్తి, మన ఉపాధి, మన అభివృద్ధి

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఆత్మ నిర్భర్ భారత్ అనే ఆలోచనను రూపొందించారు. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మన దేశీయ ఉత్పత్తులను వాడటం, ప్రోత్సహించడం ద్వారా మన ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. తద్వారా జీడీపీ వృద్ధి చెందుతుంది. ఆత్మ నిర్భర్ భారత్ పై ప్రజలలో అవగాహన కల్పించి, వారిని భాగస్వాములను చేసేందుకు జనసేన, భారతీయ జనతా పార్టీలు సంయుక్తంగా ఈ వినాయక చవితి నుంచి కార్యక్రమాలు చేపడతాయని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి కారణం ఏమిటంటే మన దేశంలో ఏ పనైనా ప్రారంభించినప్పుడు విజయం కలగాలని విఘ్నేశ్వరుడికి తొలి పూజ చేసి మొదలు పెడతాం. అందుకే ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి వినాయక చవితి పర్వదినాన్ని ఎంచుకున్నాం. మన పండగల్లో, సంప్రదాయ కార్యక్రమాల్లో మనకి తెలియకుండానే విదేశీ వస్తువులు చేరిపోతున్నాయి. విదేశాల్లో తయారైన దేవతామూర్తుల విగ్రహాలు, పూజా ద్రవ్యాలు, పూజా సామగ్రిలు ఉపయోగిస్తున్నాం. తద్వారా ఆ దేశ అభివృద్ధికి తమకు తెలియకుండానే తోడ్పడుతున్నాం. ఈ వినాయక చవితికి మనం ఏది కొన్నా అది స్వదేశీ ఉత్పత్తా..? లేక విదేశీ ఉత్పత్తా అని చూడాల్సిన అవసరం ఉంది. ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం ఒక వర్గానికో, ఒక ప్రాంతానికో సంబంధించినది కాదు. దేశ ప్రజలందరికీ సంబంధించింది. దేశ అభివృద్ధికి సంబంధించింది. మన దేశీయ వస్తువులు కొంటే మన దేశ ఉత్పత్తిదారులకు ఉపయోగపడుతుంది. ఆత్మ నిర్భర్ భారత్ అంటే – మన ఉత్పత్తి ... మన ఉపాధి ... మన అభివృద్ధి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు అని జనసేనాని పేర్కొన్నారు.

### గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజల బాధలు ఆవేదన కలిగిస్తున్నాయి

గోదావరి నది కారణంగా దాదాపు 200 గ్రామాలు, నీట మునిగి వేల మంది నిరాశ్రయులు అవ్వడం చాలా బాధాకరం. వరద ముంపు ప్రజలు పడుతున్న బాధలు ఆవేదన కలిగిస్తున్నాయి. సకాలంలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యి ఉంటే ఈ పరిస్థితి దాపురించి ఉండేది కాదు. వరద ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవడానికి జనసేన పార్టీ బృందాలు ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటించాయి. అక్కడి పరిస్థితులు పరిశీలించారు. వారు చెప్పిన వివరాల ప్రకారం పునరావాస కేంద్రాల్లో సరైన వసతులు లేవు. వరదలు, వర్షాలు కారణంగా అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడానికి సరైన వైద్య సదుపాయాలు లేవు. వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో లేరు. ముఖ్యంగా పసిపిల్లలు పాలు లేకుండా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసింది. పాలకోసం అధికారులను ప్రశ్నిస్తే అత్యవసర వస్తువుల జాబితాలోకి పాలు రావని మానవత్వం లేకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం దురదృష్టకరం. ఈ అత్యవసర సమయంలో పాలను కూడా అత్యవసర జాబితాలో పాలను చేర్చి పసిపిల్లల ఆకలి తీర్చాలి. తాగు నీరు కూడా అందటం లేదు. అలాగే మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ గారు కోరారు. వరద మూలంగా రైతాంగాం తీవ్రంగా నష్టపోయింది. వరద ఉధృతి కారణంగా సుమారు పదివేల ఎకరాల మేర వరి పంట, 14 వేలకు పైగా ఎకరాలలో ఉద్యానపంటలు నీట మునిగాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకున్నారు. ఇప్పటికైనా సకాలంలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి భవిష్యత్తులో వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఆ నిర్వాసితులకు తగిన ఆర్థిక సహాయం అందించాలి. రైతాంగానికి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలి. పరిస్థితులలో కరోనా వ్యాప్తి కాకుండా మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ గారు కోరారు .

### శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో దుర్ఘటన దురదృష్టకరం

తెలంగాణ రాష్ట్ర పరిధిలోని శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం అత్యంత దురదృష్టకరమైనది. ఈ దుర్ఘటనలో చిక్కుకుపోయిన తొమ్మిది మంది సిబ్బంది మృత్యువాత పడటం బాధ కలిగించింది. మృతుల కుటుంబాలకు నా తరఫున, జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలను అన్నీ విధాలా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

### తెలుగు క్రీడా తేజాలకు అభినందనలు

ప్రతిష్టాత్మకమైన క్రీడా పురస్కారాలు అర్జున, ధ్యాన్ చంద్ అవార్డులకు ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు ఎంపికకావడం పట్ల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు.

అర్జున అవార్డుకి అమలాపురం పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీ రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజు, ధ్యాన్ చంద్ అవార్డుకి విశాఖపట్టణానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారిణి, కోచ్ శ్రీమతి ఉష ఎంపికయ్యారు. తెలుగు క్రీడా తేజాలైన ఆ ఇద్దరికీ నా తరఫున, జనసేన పార్టీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. షట్లర్ గా శ్రీ సాత్విక్ కామన్ వెల్త్ పోటీలతోపాటు అనేక అంతర్జాతీయ టోర్నీల్లో విజేతగా నిలిచి యువ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చారు. మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రపంచస్థాయి బాక్సింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన శ్రీమతి ఉష ఇప్పుడు మరెందరో బాక్సర్లను తీర్చిదిద్దే ప్రక్రియలో ఉండటం ఆనందకరం. ఆమె శిష్యులు రాణించి దేశానికి మరిన్ని విజయాలు అందించాలని కోరుకొంటున్నాను. ఈ క్రీడాకారులిద్దరికీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మెండుగా ఉండటంతోనే ఈ విజయాలు సాధించారు. వారికీ నా అభినందనలు తెలుపుతున్నానని జనసేనాని పేర్కొన్నారు.

### ఆంధ్ర, ఒడిశా సరిహద్దులో ఉన్న కుటుంబాలకు నిత్యావసర సరుకులు సహాయం చేసిన ఇచ్ఛాపురం జనసైనికులు

ఇచ్ఛాపురం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లాలోని ఆంధ్ర ఒడిశా సరిహద్దు అయిన ఇచ్ఛాపురం పరిసరాల్లో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు కరోనా మహమ్మారి కష్ట కాలంల, అలాగే మెగాస్టార్ చిరంజీవి గారు పుట్టినరోజు సందర్భంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు తిప్పనదుర్యోధన రెడ్డి గారు సహాయం చేయడం జరిగింది. మన పొరుగు రాష్ట్రం అయిన ఒడిషా రాష్ట్రంకి సంబంధించిన పేటూరు గ్రామానికి చెందిన మంగళ రామలక్ష్మి కుటుంబానికి ఇచ్ఛాపురం మండలం జనసేన నాయకులు శ్రీ తిప్పన దుర్యోధన రెడ్డి గారు తన వంతునా 1000 రూపాయలు, 20kg బియ్యం, 5kg కూరగాయలు మరియు నిత్యావసర సరుకులు సహాయం చేయడం జరిగింది.

## జనసైనిక్ పంచ్

శ్రీనివాస్ కూసుమపూడి ( జనసేన అధికార ప్రతినిధి )

» 'చేయూత' నందించడానికి సార్ కి అగ్రవర్ణాలలో నిరుపేద అక్కాచెల్లెమ్మలే కనిపించలేదంటారా? ఏది ఏమైనా కులాల వారీగా విభజించి రైతులకు 'భరోసా', మహిళలకు 'చేయూత' నివ్వడం ఏదైతే ఉందో.?

» భారీగా వస్తోన్న కృష్ణానది వరద నీటిని ఈసారైనా సద్వినియోగం చేసుకుంటారంటారా? లేక క్రిందటి ఏడాది చేసినట్టే డ్రోన్ కెమెరాలు పెట్టి లింగమనేని గెస్ట్ హౌస్ మునిగిందో లేదో చెక్ చేసుకుంటూ కూర్చుని నీటిని వృధా చేస్తారంటారా?

### రైల్వేకోడూరులో మెగా, జనసైనికుల ఆధ్వర్యంలో "మెగాస్టార్ ది లెజెండ్" పుస్తక ఆవిష్కరణ



రైల్వే కోడూరు ( జనస్వరం ) : మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదిన వారోత్సవాలు లో భాగంగా 5వ రోజు అయిన బుధవారం, రైల్వేకోడూరు లోని తేజ కళ్యాణ మండపం నందు, అఖిల భారత చిరంజీవి యువత ఆదేశాల మేరకు (మెగాస్టార్ ది లెజెండ్) పుస్తక ఆవిష్కరణ మెగా అభిమానులు, జనసైనికుల ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర, మరియు నానబాల పురుషోత్తం గారి ఆధ్వర్యంలో, సీనియర్ మెగా అభిమానులు అందరిని ఏకం చేసి వారి చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేయటం జరిగింది. సీనియర్ మెగా అభిమానులు మాట్లాడుతు, చిరంజీవి గారికి సినిమాకి అయిన, రాజకీయ పరంగా అయిన, ఆయన వెంట మేము ఎల్లప్పుడూ ఉంటామని, తెలియజేసారు. చిరంజీవి గారు తన స్వంత ఎదుగుదలతో పైకి ఎదిగారని, అలాగే స్వచ్ఛందంగా తన అభిమానులు సేవా కార్యక్రమాలు చేయడం కూడా చూస్తూనే ఉన్నాం. చిరంజీవి గారు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజకీయాలకు, కులమతాలకు, అతీతంగా మమ్మల్ని ఏకం చేసినటువంటి రైల్వేకోడూరు చిరంజీవి యువతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సుబ్రమణ్యం, బొక్కసం చలపతి, పాల చలపతి, నార్జాల మురళి, జోగినేని మణి, నందా బాల, పోతురాజు నవీన్, నార్జాల హేమారాజ్, సోడిశెట్టి సుబ్రమణ్యం, గిద్దలూరు భాను, పంద్రా నాగేంద్ర జనసేన పార్టీ ఇంచార్జ్ బోనాసి వెంకట సుబ్బయ్య, గంధంశెట్టి దినకర్ బాబు, ముద్దపాల రామ సుబ్బయ్య, ముద్దపాల సభాపతి, ముత్యాల కిషోర్, అంకిపల్లి అఖిల్, కొక్కంటి మహేష్, కుప్పాల జ్యోతి, ప్రకాశ్, మధుసంజు, సుబ్రమణ్యం, రామకృష్ణ, బాలు, మరియు మెగా అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన హెల్పింగ్ హ్యాండ్స్ - కువైట్ వారి ఆధ్వర్యంలో జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా 35 రోజుల సేవా కార్యక్రమాలు

న్యూస్ ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను జనసేన హెల్పింగ్ హ్యాండ్స్ - కువైట్, వ్యవస్థాపక అధ్యక్షులు గంగారపు చంద్రశేఖర్, కంచన శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో దాతల సహాకారంతో 35 రోజుల సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు.

16 వ రోజు ( 16 ఆగష్టు ) :

రాయచోటిలోని ప్రేమాలయంలోని వృద్ధాశ్రమంలో వెజిటేబుల్ ఫ్రీడ్జ్ వితరణ చేసి, వృద్ధులకు ఆన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.



17 వ రోజు ( 17 ఆగష్టు ) :

కరోనా కాలంలో వేడి నీరు తాగితే కరోనా బారిన పడకుండా కొంత మేరకు మంచిదని ప్రొద్దుటూరులోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో హాట్ వాటర్ ప్లాస్కులు పంపిణీ చేయడం జరిగింది.



18 వ రోజు ( 18 ఆగష్టు ) :

సుబ్బమ్మ, వెంకట సుబ్బమ్మ అనే ఇద్దరు నిరుపేద మహిళా కుటుంబాలకు ఐదు వేల రూపాయల నిత్యావసర సరుకులు ( ఇందులో రెండు బియ్యం పాకెట్లు 20 రకాల సరుకులు ) పంపిణీ చేశారు.



19 వ రోజు ( 19 ఆగష్టు ) :

ప్రొద్దుటూరు పట్నంలోని మదర్ థెరిస్సా, వృద్ధాశ్రమం, విజయేశ్రీరి వృద్ధాశ్రమం, శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమం అనాథ చిన్న పిల్లలు ఆశ్రమం ప్రతి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశారు.



20 వ రోజు ( 20 ఆగష్టు ) :

కమలాపురంలో పద్మావతి అనే నిరుపేద వృద్ధురాలికి ఐదు వేల రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు (ఇందులో రెండు బియ్యం ప్యాకెట్లు 20 రకాల సరుకులు) ఉన్నాయి.



21 వ రోజు ( 21 ఆగష్టు ) :

ఇడమడక గ్రామంలోని గత 10 సంవత్సరాల క్రితం తల్లిదండ్రులను కోల్పోయిన నరసింహ అనే బాలుడికి ఐదు వేల రూపాయల విలువ గల నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.



22 వ రోజు ( 22 ఆగష్టు ) :

డమడక గ్రామంలో కుమారి అనే వికలాంగురాలు కి ఐదు వేల రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు ఇందులో ( రెండు బియ్యం ప్యాకెట్లు 20 రకాల సరుకులు ) పంపిణీ చేశారు.




## రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పంపిణీ చేసిన జనసేన నాయకులు

న్యూస్ ( జనస్వరం ) : జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే విధానంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. మట్టి వినాయక ప్రతిమలు పంచిన జనసేన నాయకులు వినాయక చవితి సందర్భంగా అందరూ జాగ్రత్తగా ఇళ్లలోనే వినాయక చవితి జరుపుకోవాలి అని కరోనా మహమ్మారి నుండి అతి తొందరగా ప్రపంచాన్ని గణ నాధుడు గట్టెకించాలని కోరుతూ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను జనసేన నాయకులు పంచిపెట్టారు. కరోనా కారణంగా జనాలు గుంపుగా ఉంటే ప్రమాదం అని, ప్రభుత్వం వినాయక మండపాలకు పర్మిషన్ ఇవ్వకుండా, వేలమంది జనాలు ఉండే మద్యం షాపులకి పర్మిషన్ ఇవ్వడం దారుణం అని అన్నారు. అలాగే వినాయక విగ్రహాల ఎత్తుపై ప్రభుత్వం ఒక నెల ముందుగా ఇటు భక్తులకు అటు విగ్రహాలు తయారు చేసే వారికి తెలియచేసి ఉంటే బాగుండు అని చెప్పారు. వారు ఇపుడు చాలా ఆర్థికంగా దెబ్బ తిన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి ఇళ్ళకే పరిమితమై కేవలం మట్టి వినాయకుడి విగ్రహానికి మాత్రమే పూజలు చెయ్యాలి అని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లా కోవిడ్ ప్రభుత్వ ఆసుపత్రులకు జనసేన పార్టీ ద్వారా వెంటిలేటర్స్ సెట్ పంపిణీ




న్యూస్ ( జనస్వరం ) : సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా కోవిడ్ బాధితుల కోసం ఈ నెల 27న ప్రతి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ సిలిండర్, ఆక్సీమీటర్, మాస్క్ కిట్లను అందించే బృహత్కార్యం చేపట్టడం జరుగుతుంది. జనసేన నాయకులు వెంటిలేటర్స్ కిట్లను తమ స్వంత డబ్బులు ద్వారా ఆయా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు దానం చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం మానవాళి కరోనా మహమ్మారితో బాధపడుతోంది. కరోనా రోగులకు మన దేశంలో తగిన వైద్య సదుపాయాలు కూడా అంతంత మాత్రమే. అందుకే మన రాష్ట్రంలో జనసేన పార్టీ ద్వారా వెంటిలేటర్స్ ను వితరణ చేయాలని భావించారు. మరణించిన తరువాత సాయం చేయడం కంటే బ్రతికున్నపుడు ఆ ప్రాణాన్ని కాపాడటం పెద్ద సాయం. ఈ అంశంతో జనసేన పార్టీ ముందుకు వెళ్తోంది.

జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.


9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl



జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన ( 02 సెప్టెంబర్ ) సందర్భంగా మీ ఫోటోతో జనసేనానికి మన జనస్వరం న్యూస్ పేపర్ నందు జన్మదిన శుభాకాంక్షలు తెలపాలి అనుకుంటున్నారా?

వాట్సప్ నెంబర్ : 9642067900

ఈ వాట్సప్ నంబర్ ను 28 ఆగష్టు సాయంత్రం లోపు సంప్రదించగలరు.

గమనిక : ఈ న్యూస్ 30 ఆగష్టు రోజున విడుదల అయ్యే వార సంచికలో వస్తుంది. మీరు వేయించే యాడ్స్ జనస్వరం నాణ్యమైన వార్తాప్రపంచానికి దోహదపడుతాయాని గమనించగలరు.

జనసేన పార్టీకి మన వంతు సహాయంగా తోడ్పాటు అందించండి.
https://janasenaparty.org/donations